శ్రీఖరనామ సంవత్సరం

-----------------

శ్రీగణేశాయనమః

ఉగాది కృత్యం

చైత్ర శుద్ధ పాడ్యమి నాటినుంచి కొత్త తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుంది. ఆ రోజు ఉగాది పండుగగా జరుపుకోవడం ఆనవాయితీ. మనం
చాంద్రమానం పాటిస్తుండగా, తమిళులు సౌరమానం పాటించడం ద్వారా ఈ పండుగ జరుపుకుంటారు. నూతన వస్త్ర ధారణ చేసి ఇష్ట దైవాన్ని ప్రార్థించి, అనంతరం తీపి, పులుపు, కారం, వగరు, ఉప్పు, చేదుతో కూడిన పచ్చడిని తింటారు. దీంతో పండుగ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనంతరం పంచాంగ శ్రవణం ద్వారా నూతన సంవత్సర విశేషాలతో పాటు వ్యక్తిగత జాతక విశేషాలు తెలుసుకుంటారు. ఈరోజున బంధువులతో పంచభక్ష్యాలు భుజించి, ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం ఆనవాయితీ.

- తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలతో కూడినదే పంచాంగం. తిథులు శ్రేయస్సుకు, వారాలు ఆయుర్వృద్ధికి, నక్షత్రాలు పాప పరిహారానికి, యోగాలు రోగ నివారణకు, కరణాలు కార్యసిద్ధికి ఉపకరిస్తాయి.
- చాంద్రమాన ప్రకారం ఈ ఏడాదిని శ్రీ ఖరనామ సంవత్సరమని, బార్హస్పత్యమానం ప్రకారం క్రోధినామ సంవత్సరమని, గురుదయాబ్ధముచే ఆశ్వయుజాబ్దమని పిలుస్తారు. ప్రభవాది 60 సంవత్సరాలలో 25వది ఖరనామ సంవత్సరం.

మకర సంక్రాంతి

14.01.2012తేదీ శనివారం తెల్లవారుజామున గం.5.55లకు మకరరాశిలో రవి ప్రవేశం. ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం. మకర సంక్రాంతి పండగ 15.01.12 ఆదివారం ఉంటుంది.

కర్తరి నిర్ణయం

------

- 04.05.2011 డొల్లు కర్తరి,11.05.11 నిజకర్తరి(అగ్నికర్తరి) ప్రారంభం.29.05.11వ తేదీ కర్తరి ముగుస్తుంది.
- మూఢములు

24.03.11వ తేదీన ప్రారంభమైన గురుమూఢమి 20.04.11తేదీ బుధవారంతో ముగుస్తుంది. అలాగే 14.07.11వ తేదీ గురువారం శుక్రమూఢమి ప్రారంభమై18.09.11 ఆదివారంతో ముగుస్తుంది. మూఢమి రోజుల్లో సాధారణ కార్యక్రమాలు తప్ప వివాహాది శుభముహూర్తాలు ఉండవు.

పుష్కరాలు...

- 07.05.11వ తేదీ శనివారం తె.3.11 గంటలకు(తెల్లవారితే ఆదివారం) మేషరాశిలో గురుని ప్రవేశంతో గంగానది పుష్కరాలు ప్రారంభమై 12రోజుల పాటు జరుగుతాయి.

--------

గ్రహణాలు...

------

15.06.11 తేదీ బుధవారం రాత్రి 11.56గంటలకు రాహుగ్రస్త చంద్రగ్రహణం ప్రారంభమవుతుంది. శుద్ధ మోక్షకాలం రా. గం.3.35.
ఈ గ్రహణాన్ని జ్యేష్ట, మూల నక్షత్రాల వారు, వృశ్చిక, ధనుస్సు రాశుల వారు చూడదారు. వీరు చంద్ర, రాహువులకు పరిహారాలు జరుపుకోవాలి.

----------------

10.12.11వ తేదీ శనివారం, రాత్రి 6.15గంటలకు కేతుగ్రస్త చంద్రగ్రహణం ప్రారంభం. శుద్ధ మోక్షకాలం రా. గం. 9.47.
ఈ గ్రహణాన్ని రోహిణి, మృగశిర నక్షత్రాల వారు, వృషభ రాశి వారు చూడరాదు. ఈరాశి వారికి గ్రహశాంతులు జరుపుకోవాలి. ఉదయం జరుపుకునే నిత్యకృత్య కార్యక్రమాలు యథాతథంగా జరుపుకోవచ్చు.

---------------

## శ్రీఖర నా మ సంవత్సర ఫలితాలు

-----------------------------

ఈ ఏడాది రాజు చంద్రుడు, మంత్రి గురుడు, సైన్య, అర్ఘ , మేఘాధిపతి బుధుడు, ధాన్యాధిపతి శుక్రుడు, రసాధిపతి కుజుడు, సస్యాధిపతి, నీరసాధిపతి రవి. నవనాయకుల్లో ఆరుగురు శుభులు,ముగ్గురు పాపులు. 'రవి ఆరుద్ర నక్షత్రంలో రాత్రి సమయంలో ప్రవేశించడం వల్ల పంటలు సమృద్ధిగా పండుతాయి. చైత్ర శుద్ధ ఏకాదశి, గురువారం ప.2.36గంటలకు రవి మేషరాశిలో ప్రవేశం వల్ల స్వల్ప వృద్ధి. ఈరోజు మేషసంక్రణం. ఈ ఏడాది పశుపాలకుడు శ్రీకృష్ణుడు, పశురక్షకుడు బలరాముడు కావడంతో పాడిపరిశ్రమ విశేషంగా అభివృద్ధి చెందుతుంది.పాల ఉత్పత్తులు పెరుగుతాయి. ఈఏడాది పప్పుదినుసులు, తెల్లని ధాన్యాలు బాగా పండుతాయి. వర్షలగ్నం తుల, జగర్లగ్నం సింహం అయినది.
ఈ ఏడాది రాజు, మంత్రి చంద్రుడు , గురుడు ఇద్దరూ శుభులే కావడం కొంతవరకూ పాలన సజావుగానే సాగినా పంచగ్రహ కూటమి, అక్టోబర్ నుంచి కుజునికి స్తంభన యోగం వల్ల పాలకులు లేనిపోని సమస్యలు, ఒత్తిడులు ఎదుర్కొంటారు. నిర్ణయాలలో తొందరపాటు వల్ల కొన్ని చికాకులు తప్పవు. ఈశాన్య, ఉత్తరాది రాష్ట్రాలలో అతివృష్టి, భూకంపాది ప్రమాదాలు. పంటలు సమృద్ధిగా పండుతాయి. ముఖ్యంగా ఎర్రని,తెల్లని ధాన్యాలు బాగా పండుతాయి. ఈ ఏడాది కర్షకులు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి కొత్త ఆశలు చిగురిస్తాయి. ఇరుగుపొరుగు దేశాలతో వివాదాలు నెలకొన్నా పాలకుల సమయస్ఫూర్తి వల్ల సర్దుబాటు కాగలవు. ఈ ఏడాది క్రీడారంగం, విద్య, సాంస్కృతిక రంగాలకు పెద్దపీట దక్కుతుంది. మహిళలకు ప్రాధాన్యం పెరగడంతో పాటు, రాజకీయాల్లో వీరి పాత్ర కీలకమయ్యే సూచనలు. పారిశ్రామికవేత్తలు, సాంకేతిక, పరిశోధకులకు కాంట్రాక్టర్లకు యోగదాయకంగా ఉంటుంది. ఒక కొత్త ఔషధం,లేదా పరికరం రూపొందించడం ద్వారా మన దేశానికి ప్రపంచ దేశాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. కళాకారులకు గతం కంటే మెరుగ్గా ఉంటుంది. కొత్త అవకాశాలు దక్కుతాయి. రాష్ట్రాలమధ్య జల, సరిహద్దు వివాదాలు నెలకొంటాయి. ఇనుము, సిమెంట్, బంగారం, వెండి, ముత్యాలు, బియ్యం,ధరలు పెరుగుతాయి.
రాజు చంద్రుడు కావడం వల్ల వర్షాలు సకాలంలో కురిసి సుభిక్షంగా ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు,

బియ్యం, పత్తి, ధరలు పెరిగే అవకాశం.
మంత్రి గురుడు కావడం వల్ల పాలకుల మధ్య విభేదాలున్నా సర్దుబాటుతో  ముందుకు సాగుతారు.
సేనాధిపతి బుధుడు కావడం వల్ల వాయు,మేఘాలు హడావిడి చేస్తాయి. వ్యవసాయానికి అనుకూలత.
వృద్ధనేతలు రాజకీయాల నుంచి తప్పుకుంటారు.
సస్యాధిపతి రవి కావడం వల్ల పంటలకు చీడపీడల బెడద అధికం. ఎరుపు ధాన్యాలకు డిమాండ్ పెరుగుతుంది. బంగారం వంటి లోహాల ధరలు కూడా పెరుగుతాయి.
ధాన్యాధిపతి శుక్రుడు కావడం వల్ల తెలుపు ధాన్యాలు విశేషంగా పండి రైతులు లాభపడతారు.
ఆర్ఘాధిపతి బుధుడు కావడం వల్ల కొబ్బరి, నూలు, వేరుశెనగ, పసుపు ధరలకు రెక్కలొస్తాయి. పెద్ద వ్యాపారులు మాత్రం కొంత నిదానంగా వ్యవహరించడం మంచిది. మేఘాధిపతి బుధుడు కావడం వల్ల గాలులు అధికంగా ఉంటాయి. తూర్పున   వర్షాలు, వడగండ్ల వర్షాలు పడతాయి.
రసాధిపతి కుజుడు కావడం వల్ల వెండి, బంగారం, ధరలు పెరుగుతాయి.
నీరసాధిపతి రవి కావడం వల్ల లోహాలు, రత్నాల ధరలు తాత్కాలికంగా పెరుగుతాయి. ప్రజల మధ్య విభేదాలు, జన, పశు నష్టాలు సంభవించవచ్చు.
వర్షలగ్నాత్తు షష్టమంలో పంచగ్రహకూటమి(గురు, చంద్ర, బుధ,కుజ, రవి కలయిక)తో పాటు తరచూ గ్రహకూటముల వల్ల ఉన్నతాధికారులు, పదవుల్లో ఉన్నవారికి క్లిష్టంగా ఉంటుంది. కొందరు వృద్ధ నాయకులకు ఆరోగ్యం కలవరపరుస్తుంది. దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రభుత్వాలకు గడ్డుస్థితి. కొన్నిచోట్ల ప్రభుత్వాలు మారే సూచనలు. ఇక అక్టోబర్ 30నుంచి కుజుడు సింహరాశిలో ప్రవేశం, వక్రగతి, కుజస్తంభన వల్ల ఈతిబాధలు, భూకంపాలు, తుపాన్లు, వర్షబీభత్సాలు, వరదలు వంటి ఉపద్రవాలు సంభవిస్తాయి. ప్రజలు ఒత్తిడులు ఎదుర్కొంటారు. అలాగే అంతుబట్టని వ్యాధులు ఆందోళన పరుస్తాయి.
శుభమస్తు...
--------